

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

శుక్రవారం 19, సెప్టెంబర్ 2025 పేజీలు - 8



## పెండింగ్‌లో ఉన్న సదరం కేసులను నెలలో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

పెండింగ్‌లో ఉన్న సదరం కేసులను వచ్చే నెలలోపు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి డిఆర్‌డిఓ శేఖర్ రెడ్డిని ఆదేశించారు. గురువారం ఆమె నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహించే సదరం శిబిరాన్ని సందర్శించారు. సదరం క్యాంపులను ఆసుపత్రిలోని పాత భవనంలో నిర్వహిస్తుండగా, నూతన భవనంలోకి మార్చాలని ఇదివరకే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అయితే కొత్త భవనానికి సంబంధించిన పార్టీషన్, ఎలివేషన్ పనుల వల్ల శిబిరం మార్పు సాధ్యమా కాలేదని డిఆర్‌డిఓ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. పాత భవనంలోని ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కొత్త భవనంలో సదరం క్యాంపుల నిర్వహణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక పెండింగ్‌లో ఉన్న 2564 సదరం దరఖాస్తులను పరిశీలించి వచ్చే నెల నాటికి క్యాంపుల నిర్వహన, పరిష్కారం పూర్తిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిజి హెచ్ డిప్యూటీ ఆర్ఎంఓ డాక్టర్ నగేష్ తదితరులు ఉన్నారు.

## ప్రజా అవసరాల కోసం సిఎస్ఆర్ నిధులు వినియోగించాలి

### ఎంపీ చామల




చిట్యాల, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజా అవసరాలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కంపెనీ యాజమాన్యాలు సిఎస్ఆర్ నిధులను వెచ్చించాలని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం చిట్యాల మండలంలోని వెలిమినేడు పిఎస్సి, చిట్యాల పిఎస్సి కేంద్రాలకు ఎంపిఎల్ కంపెనీ యాజమాన్యం హాస్పిటల్‌కు కావాల్సిన సామాగ్రి, వైద్య పరికరాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డాక మిగులు బడ్జెట్‌తో ఉన్న రాష్ట్రాన్ని ముందస్తు ప్రణాళిక లేకుండా అనవసర కార్యక్రమా లకు నిధులు వెచ్చించి నేడు అప్పుల ఊబిలో ఉంచిన ఘనత గత ప్రభుత్వ పాలకులదేనని విమర్శించారు. కంపెనీ యాజమాన్యం గ్రామీణ ప్రజల అవసరాలను గుర్తించి వారికి కావలసిన మౌలిక వసతులను కల్పించి సామాజిక స్పృహను చాటాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ ఎంపిఎల్ కంపెనీ యాజమాన్యం వైద్యరంగంతో పాటు విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేయాలని గ్రామీణ ప్రాంతాల పాఠశాలలలో మౌలిక వసతులను కల్పించి విద్యార్థుల అభివృద్ధికి దోహదం చేయాలని కోరారు. నకిరేకల్ నియోజకవర్గం దాదాపు 70 కిలో మీటర్ల పరిధి జాతీయ రహదారి విస్తరించి ఉన్నందున సీఎం త్వరలోనే జాతీయ రహదారిని గ్రీన్ హైవేగా రూపొందించే అవకాశం కూడా ఉంది అని అన్నారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం దృష్టి పెట్టడం అభినందనీయమన్నారు. చిట్యాల మండలంలో డ్రై పోర్ట్ ఏర్పాటు కోసం ప్రభుత్వ ప్రతిపాదనలు పంపిందనికి సంబంధించి త్వరలోనే విధివిధానాలు చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి, మాజీ చైర్మన్ చిన్న వెంకటరెడ్డి, డిసిసి జిల్లా కార్యదర్శి పోకల దేవదాస్, ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు, జడల చిన్న మల్లయ్య, సింగల్విండో చైర్మన్ రఘుమారెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్వో వేణుగోపాల్ రెడ్డి, తాహసిల్దార్ కృష్ణ నాయక్, ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, నాయకులు అంతటి నరసింహ, గోలీ గణేష్, కంపెనీ ప్రతినిధులు రామ్ నిరంజన్, హితేష్, ప్రదీప్ పాల్గొన్నారు..

## వర్షపు నీటి నిల్వతో చిత్తడిగా బస్టాండ్...!

- వాణిజ్య షాప్‌ల నుండి పైసా వసూల్ - అభివృద్ధి శూన్యం

- బూరుగు మల్లికార్జున్ పేరు చెడగొడుతున్న ఆర్టీసీ

- ఆర్టీసీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఉన్న ప్రయాణికుల ప్రాంగణం గుంతలు గుంతలుగా ఉండడం వర్షపు నీరు చేరడంతో చిత్తడిగా ఏర్పడి ప్రయాణికులు వెళ్లలేని భీకర స్థితికి చేరుకుంది. పేరుకే మర్రిగూడ మండల కేంద్రం అనే పెద్ద పేరు. సంవత్సరాలు గడుస్తున్నా ఇక్కడ శాశ్వత కాంక్రీట్ రోడ్డు వేయలేదంటే పాలకుల లోపమా ఆర్టీసీ వైఫల్యమా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. బస్టాండ్ ఆవరణంలో ఉన్న వాణిజ్య షాపుల నుంచి ఆర్టీసీ యాజమాన్యం వేలకు వేల రూపాయలు వసూలు చేస్తూ డబ్బులు దండుకుంటున్నాయి. ఇంకా ఎన్ని సంవత్సరాలు వర్షాకాలంలో ఇక్కట్లు చిత్తడితో తంటాలు అనే విమర్శలు వెల్లి వెతుతున్నాయి. ప్రజలకు ఉపయోగపడాలని మర్రిగూడ బస్టాండ్ కోసమని బూరుగు మల్లికార్జున్ అతని కుటుంబ సభ్యులు స్థలాన్ని దానం చేశారు. ప్రస్తుతం అతని పేరును చెడగొట్టే



విధంగా ఆర్టీసీ సిబ్బంది పడుకున్నారా.? అవుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి ప్రస్తుత పరిణామాలు చూస్తుంటే. దీనిపై నల్గొండ డిపో మేనేజర్ పొంతన లేని సమాధానాలు చెప్తూ కాలం గడుపుతున్న పరిస్థితి నెలకొంది. అసలు ఆర్టీసీ ఆవరణంలో ఉన్న వాణిజ్య షాపుల నుండి పైసలు ఎటు పోతున్నాయి. ఆర్టీసీ అవలంబిస్తున్న మొద్దు నిద్రపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళలో విద్యుత్ వెలుగులో చూడచక్కగా కనిపి స్తున్న వర్షాలు వస్తే చాలు దాని అసలు రూపం మనకు దర్శనమిస్తుంది. తక్షణమే జిల్లా డిపో మేనేజర్ స్పందించి శాశ్వత కాంక్రీట్ రోడ్డు వేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని రేవంత్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సిఎం రేవంత్ రెడ్డిని కలిసి 2 కోట్ల రూపాయల చెక్ అందజేసిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి కుటుంబసభ్యులు. 2 కోట్లను తన నియోజకవర్గంలోని రైతుల కోసం ఖర్చు చేయాలని విజ్ఞప్తి లక్ష మంది రైతులకు ఒక్కో యూరియా బస్తా ఉచితంగా అందజేయాలని కోరిన ఎమ్మెల్యే ఇటీవల ఎమ్మెల్యే కుమారుడు సాయి ప్రసన్న వివాహం. మిర్యాలగూడలో భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేయాలని భావించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి–కానీ రిసెప్షన్ ను రద్దు చేసుకొని ఆ డబ్బును రైతుల కోసం ఖర్చు చేయడానికి ముందుకు వచ్చిన ఎమ్మెల్యే బత్తుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కుటుంబ సభ్యులను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.



# సూపర్ మార్కెట్‌ను సందర్శించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు



నేరడుగొమ్ము, మేజర్‌న్యూస్ : నేరడుగొమ్ము మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ఇంటర్ విద్యార్థులు వాళ్ళ సబ్జెక్టు రిటైల్‌లో భాగమైన పరిశ్రమ సందర్శన అనే ప్రోగ్రాం కోసం దేవరకొండలోని అంజలి సూపర్ మార్కెట్ను గురువారం సందర్శించి సూపర్ మార్కెట్‌లోని అన్ని వస్తువులను ఏ విధంగా వినియోగదారుల కొనుగోలు నిమిత్తం అమరుస్తారో స్టోర్ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్యాకింగ్, బిల్లింగ్ తదితర విషయాలను కూడా అడిగి తెలుసుకున్నారు.ఇలా పలు రకాల పరిశ్రమలు సందర్శించడంతో జ్ఞానాన్ని విద్యార్థులు పొందవచ్చని అదే విధంగా వృత్తిరీత్యా అవకాశాలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడు తుందని ప్రిన్సిపాల్ కొర్ర శిరీష పేర్కొన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో అజ్మీర కోటేష్ నాయక్, ఒకేషనల్ ట్రైనర్ బెజవాడ శంకరయ్య, పిడి శ్రీను నాయక్, సునీత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం



చివ్వేంల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వల్లభాపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన తోటి స్నేహితుడు నాశబోయిన సురేష్ కుటుంబానికి (భార్య అనిత పిల్లలు వంశీ, సాత్విక్)లకు గురువారం 2006,07 పూర్వ విద్యార్థులు దశదిన కార్యక్రమానికి హాజరై ఆర్థిక సాయం అందజేశారు. రూ 60 వేలు రూపాయలు అందించారు. ఈ సందర్భంగా స్నేహితులు మాట్లాడు తూ ఆర్థిక సహాయం అడిగిన వెంటనే ప్రతి ఒక్కరు మనస్ఫూర్తిగా సహకరించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వినోద్, వీరస్వామి, బొల్లికొండ సతీష్, గుడిసె రామకృష్ణ,అశోక్, గోపి,నాగరాజు, సురేందర్, సుధాకర్, మహిపాల్ రెడ్డి,లింగారెడ్డి, వెంకటేష్, నాగార్జున, సుధీర్ విజయ్ పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన ఇంజ నరేష్



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన చేర్యాల యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మరణించగా, వారి కుటుంబ సభ్యులను గురువారం ఇంజ నర్సయ్య ఫౌండేషన్ చైర్మన్, యువజన కాంగ్రెస్ నేత ఇంజ నరేష్ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కాకల్ల శ్రీకాంత్, కల్లెం పాండు, ఇంజ శ్రీరాములు, స్టీవెన్, చేర్యాల నాగయ్య, ఇంజ బాబు, దాస్, నరేష్, వినోద్, మల్లయ్య, సిద్దులు, నవిన్, రామకృష్ణ, బాబు, స్వామి, కర్ణకర్, సాయి, శ్రీకాంత్,బాబూరావు, నరేష్, జేయంత్, కాకల్ల సుధాకర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# దేవదాయ మాజీ చైర్మన్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి



చండూరు, మేజర్‌న్యూస్ : మండలం తుమ్మలపల్లి గ్రామానికి చెందిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మాజీ చైర్మన్ బోయపల్లి సురేందర్ గౌడ్, యాదయ్య గౌడ్ కుటుంబాన్ని మునుగోడు బిఆర్ఎస్ ఇంచార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి ఆయన గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఇటీవల సురేందర్ గౌడ్ తల్లి మాజీ సర్పంచ్ బోయపల్లి సత్తమ్మ మృతి చెందడంతో దశ దినకర్మలో పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు కోడి వెంకన్న, అన్నెపర్తి శేఖర్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎంతపు మధుసూదన్ రావు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్, బిఆర్ఎస్ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్ గౌడ్, ఉపాధ్యక్షులు కూరపాటి సుదర్శన్, బోయపల్లి అనంత్ కుమార్, కూరుపాటి లక్ష్మయ్య, తేలుకుంట్ల జానయ్య, బోయపల్లి రమేష్, ఇరిగి రామన్న, బోడ శ్రీకాంత్, దాసరి వెంకటయ్య, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన సుంకరి బిక్షం గౌడ్

## – ఉపాధ్యాయ సమస్యల పై వినతి అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : పిఆర్టియు టిఎస్ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుంకరి భిక్షం గౌడ్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యములో పిఆర్టియుటిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పులగం దామోదర్ రెడ్డిలతో కలిసి బుదవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర విద్యా వ్యవస్థలో నూతన విప్లవాత్మక మార్పులు తీసుకు వస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. అనంతరం ఉపాద్యాయ సమస్యలపై మాట్లాడుతూ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహా ఉంచాలని, సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును ప్రకారం 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు వెంటనే సిపిఎస్ రద్దు చేసే ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రం అందజేశారు. పిఆర్టియుటిఎస్ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సుంకరి బిక్షం గౌడ్‌కు మునుగోడు పిఆర్టియుటిఎస్ అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్ పాషా, మేకల అన్నెపురెడ్డిలు ఆయన సేవలను కొనియాడుతూ హర్షం వ్యక్తం చేశారు.

# కుందూరు భరత్ రెడ్డికి శ్రద్ధాంజలి ఘటించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి

హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల గ్రామ వాస్తవ్యులు కుందూరు భరత్ రెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి నివాసంలో పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి, శ్రద్ధాంజలి ఘటించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ భరత్ రెడ్డి మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుందూరు వెంకట్ రెడ్డి, సాగర్ రెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, చింతల చంద్రారెడ్డి, ఆంజనేయులు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# మరణించిన పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి



హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం అనుముల గ్రామ వాస్తవ్యులు బొమ్ము పూలమ్మ మరణించగా వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చిన్న అనుముల గ్రామ వాస్తవ్యులు నడ్డి దయాకర్ మరణించగా వారి స్వగృహంలో చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పై కుటుంబాలను పరామర్శించిన అనంతరం ఆ కుటుంబాలకు అండగా ఉంటానని ఆర్థిక సాయం అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సాగర్ రెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, కలసాని చంద్రశేఖర్, సైదులు, నడ్డి వెంకటయ్య, గోర్ల ఈదయ్య, వెంకటేశ్వర్లు, ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# నా ప్రతిష్ట దెబ్బతీయడానికే సోషల్ మీడియాలో అవస్తవాలు పుకార్ల ప్రచారం

## – మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి




మునుగోడు, మేజర్‌న్యూస్ : కొంత మంది గిట్టని వ్యక్తులు నా ప్రతిష్ట దెబ్బతీయడానికే సోషల్ మీడియాలో అవస్తవాలు పుకార్లు ప్రచారం చేస్తున్నారని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్టం గుంటూరు జిల్లా ఒక ప్రైవేట్ కార్యక్రమానికి బయలు దేరిన ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని చానల్లో సోషల్ మీడియాలో, నా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతినే విధంగా తప్పుడు వార్తలు వస్తున్నాయనీ, ఈ మధ్యకాలంలో ఆంధ్రజ్యోతి పేపర్‌ని తలపించేలా అందజ్యోతి అనే పేరుతో ప్రింట్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి లేదన్న రాజగోపాల్ రెడ్డి అనే శీర్షికన నేను అనని మాటలు అన్నట్లు ప్రచురించడంపై మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి గురించి మొట్టమొదటి అసెంబ్లీలో ప్రస్తావించిందే నేను అని స్పష్టం చేశారు.మా కుటుంబమే కాంగ్రెస్ పార్టీ నేపథ్యం అన్నారు.దయచేసి తెలంగాణ సమాజం పుకార్లను నమ్మకండి అని తెలిపారు. నేను గుంటూరు జిల్లా ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరవ్వడానికి వెళ్తుంటే మా నియోజకవర్గంలో నుంచి



## ప్రభుత్వభూమిని కబ్జాచేస్తే కఠిన చర్యలు తప్పవు



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః ప్రభుత్వ భూమిని కబ్జాదారులు కబ్జాచేస్తే కఠిన చర్యలు తప్పవని మండల తహ సీల్దార్ రాగ్యానాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైకుంఠదామం పక్కన గల 435 సర్వేనెంబర్‌లో 30 ఎకరాల ప్రభుత్వ భూములలో కబ్జాదారులు జేసీబీలు చదును చేస్తుండటంతో ఫిర్యాదు మేరకు తహసీల్ధార్ రాగ్యానాయక్ పరిశీలించారు. కార్యక్రమంలో తహసీల్ధార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛతహీ సేవ కార్యక్రమం



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః స్థానిక మున్సిపల్‌శాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం స్వచ్ఛతహీసేవ కార్యక్రమం పోలీస్టేషన్, బాలికల ఉన్నత పాఠ శాలలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు, విద్యార్థినులు పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చిమొక్కలను తొలగించారు. మున్సిపల్ అధికారులు విద్యార్థినులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెకటర్ అశోక్, పట్టణ ఎస్ఐ బి.మోహన్,పాఠశాల హెచ్‌ఎం డి.నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు,పాఠశాల విద్యార్థినులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా జన్మదిన వేడుకలు




నార్కెట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ పట్టణ అధ్యక్షులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఆర్యవైశ్య మండల యువజన అధ్యక్షులు ఇడుపుల సంపత్ జన్మదిన వేడుకలు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం పుష్ప దంపతుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అనంతరం కేక్ కట్ చేసి వారిని శాలు వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు పాశం శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు జెర్రిపోతుల భరత్ గౌడ్, జొన్నలగడ్డ రాజశేఖర్ రెడ్డి, జాల సైదులు మంజుల, బోడ శంకర్, జిల్లా చిన్న పాల్గొన్నారు.

## నిరుపేదలకు శ్రీ మాతృ సేవా సమితి అండ

బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలంలోని వెంకిర్యాల గ్రామంలో నిరుపేద కుటుం బాలకు శ్రీ మాతృ సేవా సమితి అండగా నిలుస్తుంది. అదే గ్రామానికి చెందిన బీరం చిన్న స్వామి ఇటీవల మృతి చెందారు. గురువారం వారి దశదిన కర్మ నిర్వహించగా



శ్రీ మాతృ సేవా సమితి అధ్యక్షులు,మాజీ వార్డు సభ్యులు తలారి మల్లేష్ ఆధ్వర్యంలో మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ మాతృసేవా సమితి అధ్యక్షులు తలారి మల్లేష్ ముదిరాజ్ మాట్లాడు తూ గ్రామంలో ఉన్న ప్రతీ పేద కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, చింతల మహిపాల్ రెడ్డి, జంగయ్య, కంటే మహేష్, అనిల్, టంగుటూరి గణేష్,టంగుటూరి శివ,కాశి విశ్వనాథ్, జిల్కపల్లి అశోక్, శ్రీని వాస్, లింగం,శ్రీరామ్ భాస్కర్,చింతల సురేందర్, ఉప్పల వెంకటేష్, భాస్కర్, శ్రీరా ములు, స్వామి,వెంకటేష్,సాయి, విజయ్,ఎల్లేష్, నరేష్, మహేందర్ పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టిఎల్‌ఎం మేళాకి ఎంపికైన పంతంగి గ్రామ పాఠశాల ఉపాధ్యాయురాలు దేవరం మంజుశ్రీ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 16న జరిగిన జిల్లా స్థాయి టిఎల్‌ఎం మేళాలో మండల పరిధి పంతంగి గ్రామ మండల పరిషత్ ప్రాథ మిక పాఠశాల నుండి దేవరం మంజుశ్రీ తయారుచేసిన పరిసరాల విజ్ఞాన విభా గంలో "చెట్లు, మొక్కల ఉపయోగాలు" టిఎల్‌ఎంలో ప్రదర్శన చేయగా దానికి జిల్లా స్థాయి అవార్డు దక్కించుకున్నారు. ఈ అవార్డును జిల్లా కలెక్టర్ హనుమంత రావు, జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి ఎలికట్టే గురువారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయ బృందం అభినందించి హర్షం వ్యక్త పరిచారు.


## తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలి

### – గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కార్యదర్శి కొండే శ్రీశైలం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని ప్రభుత్వంని గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కార్యదర్శి కొండే శ్రీశైలం అన్నారు. గొర్రెల మేకల పెంపకదారుల సంఘం ఆధ్వర్యంలో పలు సమస్యలపై స్థానిక ఆర్డీవో వెల్మ శేఖర్ రెడ్డికి వినతి పత్రం గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నరసింహ మాట్లాడుతూ.. గొర్రెలకు నట్టల నివారణ మందులు గత రెండు సంవత్సరాల నుండి అందించడం లేదని, పెంపకదారులు ప్రైవేట్ మెడికల్ షాప్ ను ఆశ్రయించి వేలాది రూపాయల మందులు కోనుగోలు చేసి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే గొర్రెలకు నట్టల నివారణ మందులు అందించాలని ఆర్డివోని కోరారు. కార్యక్రమంలో గొర్రెల మేకల పెంపకదారుల సంఘం మండల కమిటీ అధ్యక్షులు భీమనగోని బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు జెనిగల యాదయ్య, మండల సహయ కార్యదర్శి గజ్జి పాండు, అడిగే బీరప్ప, జంగయ్య, వెంకటేష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## డా॥ ఏనుగు నర్సింహరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన విపంచి ఫౌండేషన్ బృందం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా ప్రముఖ సాహితీవేత్త మహబూబ్ నగర్ అడిషనల్ కలెక్టర్ డా॥ ఏనుగు నర్సింహరెడ్డి నియామకం అయిన సందర్భంగా విపంచి ఫౌండేషన్ బృందం హైదరాబాద్‌లోని భాష సాంస్కృతిక శాఖ కార్యాలయంలో డా॥ ఏనుగు నర్సింహరెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ చైర్మన్ గ్రామీణ గ్రంథాలయ ఉద్యమకారులు అనుముల శ్రీనివాస్, గడ్డం సత్యనారాయణ, జ్యోతిష పరిశోధకులు కూరెళ్ళ నరసింహచారి, శివ శెట్టి శివప్రసాద్ పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధికి నాంది

### – భాజపా పట్టణ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్



చౌటుప్పల్, మేజర్ న్యూస్ ః గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే దేశం అభివృద్ధికి నాంది పలుకుతున్నట్టుగా ఉంటుందని, పల్లెలే దేశానికి పట్టుగోమ్మలు అని భాజపా పట్టణ కమిటీ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ అన్నారు. పట్టణ పరిధి లింగోజిగూ డెంలో భాజపా బూత్ 28,29 కమిటీల అధ్యక్షులు ఇటికల దామోదర్ రెడ్డి ఆధ్వర్యం లో సేవా పక్షంలో భాగంగా గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవర ణలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం నిర్వహించారు. పరిసరాలు శుభ్రం చేశారు. కార్యక్రమంలో మాజీ జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య, ఊదరి రంగయ్య, పర్నె అంజిరెడ్డి, కడారి ఐలయ్య యాదవ్, పర్నె శేఖర్ రెడ్డి, ఎర్రగోని మల్లేశం, బోసి కృష్ణ, బాతరాజు గణేష్, పిల్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోనీ దామెర భీమనపల్లి ప్రాథమిక, ఉన్నత మర్రిగూడ కస్తూరిబా పాఠశాలలో గురువారం జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా తనిఖీలు చేశారు. ఉపాధ్యాయుల టీచింగ్ డైరీలు, పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు, మధ్యాహ్న భోజనం, ప్రాథమిక పాఠశాలలో కిచెన్ గార్డెన్‌లను పరిశీలించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు చేశారు. ఉపాధ్యాయులందరూ ఆంగ్లభాషలోనే బోధన చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బిట్టు శ్రీనివాస్ పాల్గొన్నారు.